తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
11 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :



# సార్... వరద ఇంట్లోకి వచ్చేసింది



## నా పుస్తకాలు అన్నీ తడిసిపోయాయి..

- విద్యార్థికి సీఎం భరోసా: భవిష్యత్తులో వరద రాకుండా చూస్తాం
- బాలుడి నుంచి వరద వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- గంగూబాయి కుంట కబ్జాపై ఫిర్యాదు: చర్యలకు సీఎం ఆదేశం
- వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు
- హైడ్రా చర్యలతో నగరంలో వరద నియంత్రణ ప్రయత్నాలు

**మహానగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నగరం తడిసి ముద్దవుతోంది. ప్రతి రోజూ నగరంలో ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీల నుంచి మురుగు నీరు రహదారులపైకి చేరుతూ ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతోంది. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం హైదరాబాద్‌లోని వరద ముంపు ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.**

హైదరాబాద్: భారీ వర్షాలతో హైదరాబాద్ మహానగరంలో వరదలు ముంపు ప్రాంతాలను ముంచెత్తాయి. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం వరద ముంపు ప్రాంతాలను సందర్శించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమీర్‌పేట బుద్ధనగర్‌లో 7వ తరగతి చదువుతున్న అస్వంత్ అనే బాలుడు సీఎం ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశాడు. "సీఎం సార్, వరద నీరు ఇంట్లోకి వచ్చేసింది, నా పుస్తకాలు తడిసిపోయాయి, భయమేస్తోంది" అని చెప్పాడు. దీనికి స్పందించిన సీఎం, "భయపడకు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తాను" అని భరోసా ఇచ్చారు. బాలుడి ద్వారా వరద వివరాలను తెలుసుకున్న ఆయన, స్థానికులతో పాటు అధికారులను కూడా వరద ఉధృతికి కారణాలపై ఆరా తీశారు. భవిష్యత్తులో వరద సమస్యలను నివారించేందుకు శాశ్వత పరిష్కారాలతో పక్కా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో వరద నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అమీర్‌పేట బుద్ధనగర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన సీఎం, గంగూబాయి బస్తీ సమీపంలోని కుంటను కొందరు పూడ్చి పార్కింగ్‌గా వినియోగిస్తున్నారనే ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నగరంలో వరదలకు కబ్జాలే ప్రధాన కారణమని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, హైడ్రా ద్వారా ఈ సమస్యను నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. హైడ్రా ఆధ్వర్యంలో 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా వందలాది ఫిర్యాదులను స్వీకరిస్తూ, కబ్జాలను తొలగిస్తూ వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ చర్యల వల్ల వరద ఇబ్బందులు తగ్గినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో సమస్యలు కొనసాగుతున్నాయి. అరగంట వర్షంతోనే నగరం అతలాకుతలమవుతోంది.

హైడ్రా బృందాలు, ఇతర శాఖల సిబ్బంది వరద సహాయక చర్యల కోసం నగరవ్యాప్తంగా అనుక్షణం అందుబాటులో ఉంటున్నాయి. ఈ చర్యలు కొంతమేర ఫలితాలను ఇస్తున్నాయి. భవిష్యత్తులో వరద సమస్యలను పూర్తిగా అధిగమించేందుకు ప్రభుత్వం హుటాహుటిన చర్యలు చేపడుతోంది.



### ఘనంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ జన్మదినం

**రాజేంద్రనగర్, ఆగస్టు 10 (జనం సాక్షి) :**
రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఘనంగా నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ జన్మదిన జరిగింది. మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి కి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి నమ్మిన బంటుగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, నిరంతరం ప్రజాసేవలో ముందుకు సాగుతున్న యువ నాయకులు గా ఏర్పుల కుమార్ అభిమానం సంపాదించుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్, సంతోష్‌లతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




### మణికొండలో మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక

**రాజేంద్రనగర్, ఆగస్టు 10 (జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ సీనియర్ బిజెపి నాయకులు,మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఆదివారం మణికొండ బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన సభా వేదికపై నియోజకవర్గం లోని శంషాబాద్, నార్సింగి రాజేంద్రనగర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు శాలువాతో గజమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, మణికొండ బిజెపి అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, మాజీ మహిళా కౌన్సిలర్లు, నేతలు వై. శ్రీధర్, బీరప్ప, సిద్ధప్ప, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి,సుల్గే వెంకటేష్, ఎ.వేణు, రాఘవరెడ్డి, బి. శివకుమార్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



### రుద్ర మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన నందారం ప్రశాంత్

**కొడంగల్, ఆగస్టు 10 (జనం సాక్షి) :** కొడంగల్ మండలం అంగడీ రాయిచూర్ గ్రామంలో బి.శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటుచేసిన రుద్ర మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందార ప్రశాంత్ హాజరై రెబ్బెన కట్ చేసి ప్రారంభించారు. అక్కకి వచ్చిన నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బి.రాములు, కుమ్మరి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సరసమైన ధరలకు చీరలకు కస్టమర్లకు అందించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 10 (జనంసాక్షి):** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నంబర్ 8లో శ్రీ కాంచీపురం కామాక్షి వెడ్డింగ్ సిల్క్స్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ప్రారంభించారు.శ్రీ కాంచీపురం కామాక్షి వెండింగ్ సిల్క్ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలో ప్రజలకు అందించాలని యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంది



**ఉప్పల్ ఆగస్టు 10 (జనంసాక్షి):** హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8లో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుం దన్నారు. గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు.తీజ్ పండగ సందర్భంగా ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాల ని కోరుకున్నారు. పూలను, ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా మారింద న్నారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.ఆర్.పేయింట్స్ హార్డ్వేర్ షాప్‌ను ప్రారంభించిన

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 10 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని సూర్య నగర్‌కాలనీలో నూతనంగా ఎస్.ఎస్.ఆర్.పేయింట్స్ హార్డ్వేర్ షాప్ ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ షాప్ కు వచ్చే వినియోగదా రులకు నాణ్యమైన వస్తువులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ భారస పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్ నిర్వాహకులు సరికొండ సరస్వతి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న కాలనీలు

- అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, ఆగస్టు 10 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరభద్ర నగర్ కాలనీలో శనివారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, హయత్ నగర్ డివిజన్లో ట్రంక్ లైన్ కుంగిపోవడం తో వీరభద్ర నగర్ కాలనీ కి డైవర్ట్ అయిన డ్రైనేజీ మురుగునీరు కాలనీ రోడ్లపై చెరువుల తలపిస్తున్నాయని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కి కాలనీ వాసులు తెలియజేయడం తో వెంటనే పొంగుతున్న డ్రైనేజ్ మాన్ హోల్స్ వద్దకు వెళ్లి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బి, జిహెచ్ఎంసి, హైడ్రా అధికారుల సమన్వయం తో వారి యంత్రాంగాన్ని తెప్పించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో చేసిన నిర్లక్ష్యం వలన హయత్ నగర్ డివిజన్ లో ఉన్న దాదాపు 15 నుండి 20 కాలనీలకు సంబంధించిన వాటర్ స్టాగ్నేషన్ డ్రైవ్ లైన్ ను హయత్ నగర్ లో ఉన్న చెరువులకు మళ్లించే విధంగా చర్యలు తీసుకుంటే ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉండేదని అధికారులతో వారు వాపోయారు. వీరభద్ర నగర్ కాలనీ ముఖ ద్వారం పక్కకి ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదంలో ఉందని, నేల స్థాయిలో సపోర్ట్ లేకుండా ఉన్న పిల్లర్



మరోసారి వర్షం కురిస్తే కుంగిపోయే అవకాశం ఉందని వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని కరెంటు డిపార్ట్మెంట్ అధికారులకు వారు తెలియజేశారు. హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బి, జిహెచ్ఎంసి, హైడ్రా అధికారుల యంత్రంగా సహాయంతో సమస్య పరిష్కారానికి కృషి చేసి, మళ్లీ సమస్య తలెత్తకుండా 15 నుండి 20 ఫీట్ల లోతులో ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైన్ ప్రతి మ్యాన్ హోల్ ను ఓపెన్ చేయించి చెక్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు విజయేందర్ రెడ్డి, గాలయ్య, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భరతయ్య చారి, విఠల్, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సందీప్ అధికారులు జల మండలి డీజీమ్ రాజ్ గోపాల్, ఏ ఈ రాజు, హైడ్రా వేణు, మన్సూన్ టీం, పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ ఆగస్టు 10(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో అంగరంగ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్ తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, అనంత స్వామి, షామీర్పేట్ హనుమంతరావు, ఎక్స్ ఎంపీటీసీలు రామరాజు, మహేష్, నరేందర్, వెంక టేష్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ రామ్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయ కులు విష్ణు యాదవ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రక్షబంధన్.

## తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు అగస్టు 10(జనంసాక్షి):** అన్నాచెల్లెలు అనుబంధానికి ప్రతీక రక్ష బంధన్ అని తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.రక్షాబంధన్ నేపథ్యంలో ఆదివారం తాండూర్ పర్యటనలో తెలం గాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి విద్యార్థిను లు,మహిళలు రాఖీ కట్టారు.మంగళ హారతులు ఇచ్చి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువుల గురించి ఆరాతీశారు. తానువ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విద్యభ్యాసం చేశానని, మంచి కళాశాల అని, మీరు బాగా చదివి ఉన్నతుల వ్వాలని వారికి మహేం దర్ రెడ్డి సూచించారు.అన్నా చెల్లెలు అనుబంధానికి, ప్రేమకు ప్రతీకగా నిలిచే రక్షబంధన్ సంప్రదాయం ఎంతో గొప్పదని మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డిల పరిమళ రవీందర్, భగవాన్, వై.శైలజ, అంకిత, శృతి తదితరులు ఉన్నారు.

# రైతులకు రైతు బీమా నమోదు

**బషీరాబాద్ ఆగష్టు 10 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో రైతులు రైతు బీమాకు కోసం దరఖాస్తు చేసుకోవాలని,మండల వ్యవసాయ అధికారి అనిత తెలిపిన వివరాల ప్రకారం రైతుకు 05 జూన్ 2025 నాటికి భూభారతిలో భూమి ఉండి,14 ఆగష్టు 1966 సంవత్సరం,14 ఆగష్టు 2007 మధ్య జన్మించి ఉండాలి.రైతు స్వయంగా వచ్చి దరఖాస్తును సమర్పించాలి.కుటుంబ సభ్యులు సమర్పించిన దరఖాస్తులు అంగీకరించబడవు.చివరి గడువు 13ఆగష్టు2025,పూర్తి వివరాలతో స్పష్టంగా దరఖాస్తు ఫారం నింపి,ఆధార్ కార్డ్ జిరాక్స్,పట్ట పాస్ బుక్ జిరాక్స్,నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ జతపరచాలి. అదేవిధంగా గతంలో భూమి ఉండి రైతు బీమా దరఖాస్తు చేసుకోని వాళ్ళు కూడా దరఖాస్తు ఇప్పుడు చేసుకోవచ్చు.రైతు బీమాలో మార్పులు చేసుకోవచ్చు.మీ దరఖాస్తును ఏఈవో, రైతు వేదికలో ఇవ్వాలని, మండల వ్యవసాయ అధికారి అనిత ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు

- మృతుని కుమార్తె పేరు మీద రూ.50 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్నేహితులు



**యాచారం, ఆగస్టు 10 (జనంసాక్షి):** తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు హార్ట్ స్ట్రోక్‌తో కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. 200809 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. సద్గుణ చారి కి ఒక కూతురు , కుమారుడు ఉన్నారు. తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన కుమార్తె పేరు మీద రూ. 50 వేలుది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్నేహం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.



**నిజాంపేట్ ఆగస్టు 10(జనంసాక్షి) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఆదివారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాద కపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,నాయకులు, అభిమానులు,యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితికి మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజిద్దాం

- తాండూర్ కాగ్నా నదికి జీవం పోదాం.... పర్యావరణాన్ని కాపాడుకుందాం
- కుల వృత్తులను ప్రోత్సహిద్దాం వారికి తోడుగా నిలుదాం
- బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి





**తాండూరు అగస్టు 10(జనంసాక్షి):** ప్రతి ఇంట్లో, అలాగే తాండూర్‌లోని వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని కుమ్మరి కుల అభ్యున్నతికి, అలాగే తాండూర్ ప్రజలకు తాగు నీటి వనరుల కాగ్నా నదీ కాలుష్యం నివారణకు తోడ్పడుతుందని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణ సమీపంలో ని దస్తగిరిపేట గ్రామం సందర్శించి, ఎన్నో ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న కుమ్మరి శంకర్ కుటుంబాన్ని కలుసు కున్నారు. ఈ సందర్భంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ, "మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా ఈ వృత్తిపైన ఆధారపడే ప్రజలకు ఉపాధి లభి స్తుంది. కుమ్మరి కులానికి మేలు జరుగుతుంది. కాగ్నా నది కాలుష్యం తగ్గుతుంది. అంతేకాక, ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాల కంటే తక్కువ ఖర్చుతో లభిస్తాయని తెలిపారు. శంకర్ కుటుంబంసహా తాండూర్ పరిసర ప్రాంతాల్లోని అనేక మంది కుమ్మరి కుటుంబాలు 8 అంగుళాల నుండి 5 అడుగుల వరకు వివిధ పరిమాణాలలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. కొనుగోలు చేయదలచిన వారు నేరుగా శంకర్‌ను 9908876875 సంప్రదించవచ్చు. గత ఒక నెలగా తాండూర్‌లో ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయక విగ్రహాలను ప్రతిష్టించవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై హిందూ సంఘటన్ తరఫున ఎమ్మెల్యే బయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహా రెడ్డి లను కలిసి మద్దతు కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకుడు సయ్యద్ షకూర్, జిల్లా బీసీ నాయకుడు గడ్డం వెంకటేష్, జిల్లా మహిళా నాయకురాలు నర్సమ్మ, బీసీ మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, పెద్దేముల్ యువజన అధ్యక్షుడు నవీన్, బషీరాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ అయ్యా, యువజన అధ్యక్షుడు సిద్దార్థ్ గౌడ్, బీసీ యువజన నాయకులు రాము ముదిరాజ్, వివేక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌కు రాష్ట్ర మంత్రులు



**మొయినాబాద్ ఆగస్టు 10 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని ముర్తుజాగూడ గ్రామ సమీపంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థావన చేయనున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే స్థలంలో ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ముర్తుజాగూడ సమీపంలో సబ్ స్టేషన్‌కు శంకుస్థావన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారని తెలిపారు. ఇందు కోసం ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి సక్రమంగా నిర్వహించాలన్నారు. ముర్తుజాగూడ సమీపంలో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ కు మూడు కోట్లతో ఒక ఎకర స్థలంలో నిర్మించతలపెట్టారన్నారు. ఈ సబ్ స్టేషన్ పై ఎంవిఏ పవర్ కేస్టడీ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సందర్శించిన సమయంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, అధికారులు ప్రాజెక్టు డైరెక్టర్ శివాజీ, ఇబ్రహీంబాగ్ డీఈ రమేష్ చంద్ర, కన్స్ట్రక్షన్ ఈడీ ప్రభాకర్, ఏడి రమేష్ మేడి, కిరణ్ కుమార్, మొయినాబాద్ ఏఈ హోమూ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేరబస్తీ, భారత్‌నగర్ కాలనీలకు

## 20 విద్యుత్ స్తంభాల మంజూరు



**అల్వాల్, ఆగస్ట్ 10(జనంసాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని వడ్డేరబస్తీ-జొన్న బండ, భారత్‌నగర్ కౌకూర్, మా సంతోషి కాలనీ, కొంపల్లి ప్రధాన రహదారి, గంగా అవెన్యూ, సాయి రెడ్డి కాలనీ, శ్రీనివాస కాలనీ వంటి ప్రాంతాల్లో రాత్రివేళల్లో వెలుగులు నింపి, భద్రత పెంచేందుకు 20 విద్యుత్ స్తంభాలు, తీగలు, దీపాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ.6 లక్షల నిధులు మంజూరు చేసింది. ప్రజల దీపావసరాలపై సంబంధిత శాఖలతో నిరంతర కృషి, అనుసరణ ఫలితంగా ఈ మంజూరులు సాధ్యమయ్యాయని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ నాథ్ తెలిపారు.

# బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది

- బీజేపీ ఓబీసీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్ ఆగస్టు 10 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కబీసీ బిడ్డ గుర్తిస్తున్నారని బీజేపీ ఓబీసీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 42 శాతం బీసీల రిజర్వేషన్ పూర్తిగా బీసీలకు మాత్రమే ఇవ్వాలని ఆయన అన్నా రు. భారతీయ జనతా పార్టీ బీసీలకు చెందాల్సిన 42 శాతం రిజర్వేషన్ పూర్తిగా బీసీలకే చెందాలని డిమాండ్ చేస్తుందన్నారు. మతపరమైన పదిశాతం ముస్లింలకు కేటాయిసామని కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సమాజానికి తెలిసేటట్లు ఉద్యమిస్తుందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ఏదైతే ఉందో దానికి పూర్తిగా బీసీలకు చెందేలా చేస్తూ బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కబీసీ బిడ్డ పసిగడుతున్నారని అన్నారు. ప్రస్తుతం వీళ్లకు చెప్పుపెట్టు త్వరలోనే లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే బీసీలను మోసం చేసి దొంగ హామీలు ఇచ్చి పబ్బం గడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల హోదాలో కొనసాగుతున్న వారిలో బీసీల మంత్రులు ఎంతమంది ఉన్నారు అని అందరూ గమనించాలన్నారు. మరోసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించుకోవాలన్నారు. బీసీలను మోసం చేయాలనే ఆలోచనతో ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్ 10 శాతం కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. పూర్తిగా 42 శాతం బీసీలకు మద్దతు చెందేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే బీజేపీ ఎప్పటికైనా స్వాగతిస్తుందని పేర్కొన్నారు.

# మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలు పాల్గొన్న గోవర్ధన్ రెడ్డి



**యాచారం, ఆగస్టు 10 (జనంసాక్షి):** యాచారం మండలం నం దివనపర్తి గ్రామంలో మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవర్దన్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా యాదవ సంఘం నాయకులు శాలువాతో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులుకుల పెద్దలు పాల్గొన్నారు.

## శామీర్ పేట్ మున్నూరు కాపు మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన నాయకులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ మండల మున్నూరు కాపు మండల అధ్యక్షుడు నర్సింగరావుకి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు శాలువా కప్పి ఘనంగా నిర్వ హించారు. శామీర్ పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నర్సింగరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి షామీర్పేట మండలంలో ఆది వారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్య నిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, కీసర మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు చిందం మహేందర్, జహార్ నగర్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంగం అధ్యక్షుడు పలుగుల రాజేశ్వర్ పటేల్, షామీర్పేట మున్నూరు కాపు సంఘం సభ్యులు, నర్సింగరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పదవులు పొందాలని పలువురు ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా బౌరంపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల వేడుకలు



**నిజాంపేట్ ఆగస్టు 10 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి కి శ్రావణ మాస బోనాల బోనాల కార్యక్రమం ఆదివారం ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై. ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కోర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం చేయండి - ఆప్తులను ఆదుకోండి

- రెడీటు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్






**హయత్ నగర్ ఆగస్టు 10 (జనంసాక్షి):** లక్కీడిక పూల్‌లో ని నీలోఫర్, యమ్ యన్ జె క్యాన్సర్ హాస్పిటల్‌లలో రెడీటు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్య ంలో డి.గోపి మాధవ్ రెడ్డి జన్మదిన సందర్భం గా 300 మందికి అన్నదానం చేశామని రెడీటు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ద శంకర్ తెలిపారు. ప్రతి ఆదివారం మా ఫౌండేషన్ తరపున ఏదో ఒక గవర్నమెంట్ హాస్పిటల్లో అన్నదానం చేస్తామని వారు తెలియజేశారు. "గుడిలో నువ్వు లక్ష రూపాయలు ఇచ్చిన నిన్ను భక్తుడే అంటారు, అదే ఆకలితో ఉన్నవాడికి కడుపునిండా భోజనం పెడితే దేవుడు అని అంటా రు" అని వారు అన్నారు. మా అందరితో కలిసి ఈ పవిత్ర కార్య ంలో మీరు కూడా వాలంటీర్‌గా పాలుపంచుకోండి, ప్రతి ఆదివారం గవర్న మెంట్ హాస్పి టల్ దగ్గర అన్నదానం చేయుటకు 918790815527, 919701295 527 ఈ ఫోన్ నంబర్‌లను సంప్రదించగలరని వారు అన్నారు.

# రీజెన్సీలో 'డెజ్యూనర్ రాయల్' ప్రత్యేక విందు

**హైదరాబాద్, ఆగస్టు 10 (జనంసాక్షి) :** పువ్వుల అలంకరణతో ఉన్న ఆ ఫౌంటెన్ మనస్సుకు హాయిని ఇస్తూ ఉంటే, ఐఫిల్ టవర్ సరికొత్త అనుభూతులను అందిస్తూ ఉంటే, గోడలపై ఉన్న కళాత్మక అలంకరణలు కనువిందు చేస్తూ ఉంటే.. ఏదో ఒక కలల ప్రపంచంలోకి అడుగు పెట్టిన అనుభూతి కలుగుతుంది. అది మరెక్కడో కాదు.. రీజెన్సీ కాలేజీలో 'డెజ్యూనర్ రాయల్' పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫ్రెంచ్ విందులో కనిపించిన దృశ్యాలు. షెఫ్ రోహిత్ రాజోలే మార్గదర్శకత్వంలో ఐదో సెమిస్టర్ బీహెచ్ఎంసీటీ విద్యార్థులు దీనిని నిర్వహించారు. కుకింగ్ స్కిల్స్, క్రియేటివిటీ, టీమ్ వర్క్ ఈ వేడుకలో ప్రతిబింబించాయి. భవిష్యత్తు అతిథ్య రంగ నిపుణులను తీర్చిదిద్దే కళాశాల సంకల్పానికి ఇది నిదర్శనంగా నిలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు. పర్యాటక, అతిథ్య రంగాలలో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు పెరుగుతున్న నేపథ్యంలో ఫ్రెంచ్ వంటకాలను ఈ కార్యక్రమం కోసం ఎంచుకున్నారు. సాంస్కృతిక మార్పిడి, భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫ్రెంచ్ హోటల్ చైన్లు ఈ అతిథ్య రంగంలో కెరీర్ నిర్మించుకోవా లనుకునే విద్యార్థులకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. కళాత్మక ప్రదర్శన, క్రమశిక్షణకు ప్రసిద్ధి చెందిన ఫ్రెంచ్ వంటకాలు, ప్రపంచ వంట కళలకు పునాది వేస్తాయి. ఇవి విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడం, డైనిం గ్ మర్యాదలు నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది. లగ్జరీ హాస్పి టాలిటీ రంగంలో అంతర్జాతీయ స్థాయి కెరీర్‌కి సన్నద్ధం చేస్తాయి. 'రేడియన్స్, క్రిమ్' డెజర్ట్ బుటిక్లో చేతితో తయారు చేసిన మిఠాయిలు అతిథులకు నోరూరించాయి. కళాశాల గోడలపై పాకశాస్త్ర నిపుణుల ఫొటోలు ఆకట్టుకున్నాయి. వారసత్వం, కళలు, సంప్రదాయాన్ని ప్రతిబింబించాయి. ఈ ప్రదర్శన ఫ్రాన్స్ ప్రసిద్ధ వంటకాల వేదికగా నిలిచింది. ప్రత్యేకంగా తయారు



చేసిన ఎనిమిది కోర్సుల ప్రత్యేక మెనూ అతిథులు రుచిచూశారు. బట్లర్ విధానంలో వ్యక్తిగత సేవలు అందించడం వల్ల విందు ప్రత్యేకంగా మారింది. ప్రతి వంట కంతో వైన్ కూడా అందజేశారు. ఫ్రెంచ్ ఫైన్ డైనింగ్ సంప్ర దాయాలను ప్రతిబింబించాయి. ప్రత్యేకంగా లైవ్ సాల్ట్-క్రస్టెడ్ ఫిష్ కౌంటర్ నిలిచింది. దీంతో అతిథులు నిజమైన ఫ్రెంచ్ వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా రీజె న్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ 'డెజ్యూనర్ రాయల్' లాంటి కార్యక్రమాలు మనం ఎందుకు పని చేస్తున్నామో తెలియజేస్తాయని చెప్పారు.

మా విద్యార్థుల క్రమశిక్షణ, కల్ప నాశక్తి అద్భుతమన్నారు. ఆతిథ్య రంగం ఏమి కోరుకుం టుందో? అవన్నీ మా విద్యార్థులు ప్రదర్శిస్తు న్నారని చెప్పా రు. ఈ కార్యక్రమంలో అలయన్స్ ఫ్రాన్సైజ్ (హైదరా బాద్) డైరెక్టర్ మాడ్ మిక్వా, బ్యూరో డి ఫ్రాన్స్ రోహిణి రెడ్డిపల్లి, తత్వ హైదరాబాద్ కార్పొరేట్ షెఫ్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ చెఫ్ నవీన్ నాగరాజ్, యంగ్ చెఫ్స్ అసో సియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, కార్పొరేట్ చెప్ దేబ్రాజ్ భౌమిక్, తెలంగాణ చెఫ్స్ అసోసి యేషన్ ఎగ్జిక్యూ టివ్ మెంబర్, తెరై కార్పొరేట్ చెప్ రిజ్వాన్ ఖాదర్ పాల్గొన్నారు.

# రాఖీలు కట్టి.. అన్నం పెట్టి..



**హైదరాబాద్, ఆగస్టు 10 (జనంసాక్షి) :** పండుగలకు నోచుకోకుండా రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు రాఖీలు కట్టి, 282వ అన్నదాన కార్యక్రమం నిర్వహించింది స్కై ఫౌండేషన్. ఈ సందర్భంగా అనాథలు, నిరాశ్రయులు స్కై ఫౌండేష న్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసి డెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం శిబిరం విజయవంతం

**- నిర్వాహకులకు ప్రశంసలు**

**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి):** చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం చేవెళ్లలోని వీరయ్య గార్డెన్ లో ఉచిత మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహిం చారు. పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త పి.రామకృష్ణారావు సహకారంతో, గాంధీ ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరం జరిగింది. నిర్వాహకులు బీర్ల గణేష్, ఉదయ్ మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. స్ఫూర్తిదాయకంగా ముందుకు వచ్చిన 65 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజ సేవలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శప్రాయమని వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రి వైద్యు



లు, సిబ్బంది రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు బీర్ల గణేష్, ఉదయ్ మోహన్ రెడ్డి లకు ప్రశంస పత్రాలు అందజేశారు. సేవాభావంతో సమాజానికి తోడ్పడుతున్న వీరిని పలువురు అభినందించారు. రక్తదానం వంటి మహోన్నత సేవ సమాజంలో చైతన్యం నింపుతుందని, యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని స్థానిక ప్రముఖులు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారాలపై ఆల్ కాలనీల సమాఖ్య సమావేశం

- ఆల్ కాలనీల ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ

**రాజేంద్రనగర్, ఆగస్టు 10(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ ఆల్ కాలనీల సమాఖ్య కార్య నిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆదివారం భాగ్యలక్ష్మి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఆల్ కాలనీస్



ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ ఆధ్వ ర్యంలో జరిగిన సమావేశంలో అతర్వ సభ్యులతో ఆస్తి పన్ను కోర్టు కేసు నవీకర ణలు, కొత్త మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ అవసరాలు, కనెక్టివిటీ రోడ్ల అంతరాలు, అల్కాపూర్ టౌన్‌షిప్ , హుడా కాలనీకి కమ్యూనిటీ హాల్ అవసరాలు, శాశ్వత వర ద పరిష్కారాలు, ట్రాఫిక్ సమస్యలు, పార్క్ కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి రవీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని
## కార్పొరేటర్‌కు కాలనీ వాసుల వినతి

**మల్కాజిగిరి, ఆగస్టు10 (జనం సాక్షి):** మౌలా లి డివిజన్ మోడల్ సుధా నగర్ కాలనీ లో చిన్నపాటి వర్షానికి మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నాయని కాలనీ అధ్యక్షుడు సత్యనారా యణతో కలసి కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ సునీ



త శేఖర్ యాదవ్‌కు వినతి పత్రా న్ని అందజేసి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడు తూ,ఓపెన్ నాలా లో పోడిక తీయకపోవడం వల్ల మట్టి పేరుకుపోయి చిన్నపాటి వర్షానికి నాలా పొంగి మురుగునీరు మోకాలి లోతుకుపైగా రోడ్లపై ప్రవహిస్తూ లోత ట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి వస్తున్నా యని, గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా రోడ్లు ధ్వంసమై వాహన దారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె దృష్టికి తీసుకు వచ్చిన ట్లు తెలిపారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయం

- సామాజికవేత్త, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు



**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి)** సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం అభినం దనీయమని సామాజికవేత్త, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు పేర్కొ న్నారు. ఆదివారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గర్ల్స్ హై స్కూల్ చేవెళ్ల, బాయ్స్ హై స్కూల్ చేవెళ్ల మరియు చేవెళ్లలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో చేవెళ్ల మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఖదీర్ పాషా, సయ్యద్ ఫరూక్ లు కథల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పాటు నందించాలని కోరారు.

ఈ కార్యక్రమానికి మొయినాబాద్ జెడ్పీటీసీ మాజీ సభ్యులు కాలే శ్రీకాంత్, సహకార సంఘ చైర్మన్ వెంకట్ రెడ్డి, సహకార సంఘ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ తో పాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి హృదయాలను గెలుచుకున్న లియఖత్



**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి):** ప్రజా సేవలో నాయకుడిగా నిలిచిన చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి (డివిఆర్) పుట్టినరోజు సందర్భంగా ఆదివారం విశేష సేవా కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్లలోని కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి, శీతాకాలం ముందస్తు జాగ్రత్తగా విద్యార్థుల మనసులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ (లియఖత్) స్వయంగా ముందుండి నిర్వహి చారు. తన స్వంత వ్యయంతో ఈ దుప్పట్లు అందజేసిన లియఖత్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిఆర్ ప్రజా సేవలో ఆదర్శప్రాయ నాయకుడని ఆయన పుట్టినరోజున విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రాంత ప్రజలు, స్థానిక నాయకులు లియఖత్ చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. పార్టీలో గొప్ప పదవులు చేపడుతూ నాయకుడిగా ఎదగాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు కాలే శ్రీకాంత్, చేవెళ్ల సహకార సంఘ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మండల మైనార్టీ నాయకులు హలీమ్, రషీద్, ఖదీర్, సిపిఐ కాలనీ వాసులు మహేష్, బాబు, భాను, స్థానిక నేతలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.